W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

2-4-2026

వరంగల్





## వైభవంగా శ్రీ పాంచాలరాయ స్వామి బ్రహ్మోత్సవాలు

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలోని శ్రీ పాంచాలరాయ స్వామి (శ్రీ కృష్ణ) బ్రహ్మోత్సవాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

02

## భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలు

వరంగల్ జిల్లాలోని గీసుగోండ మండలం కొనయమాకుల క్రాస్ రోడ్ వద్ద గల పిఎస్ఆర్ గార్డెన్ యందు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు బుధవారం రాజీవ్ కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.

03



## తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హనుమకొండ లోని కొత్తూరు జెండాకు చెందిన బింగి రఘు అలియాస్ సోనూ (19), బొక్కలగడ్డకు చెందిన మహమ్మద్ అసద్ (19) గంజాయి, మద్యానికి బానిసలయ్యారు.

05





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన మొత్తం 226 మంది లబ్ధిదారులకు రూ. 2 26 26 216 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా 176 మంది లబ్ధిదారులకు రూ. 53,25,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

మహా వరంగల్ బ్యూరో

06



## లైసెన్స్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రంగు శివ

- కొలువుదీరిన రాష్ట్ర నూతన కార్యవర్గం
- సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- రైతుల భూవివాదాల పరిష్కారమే ప్రధాన లక్ష్యం





**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ల సంఘం నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్‌లో కొలువుదీరింది. సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన రంగు శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే క్రమంలో రాష్ట్ర సలహాదారుడిగా దుగ్గొండికి చెందిన చెలికాని రాజు, రాష్ట్ర-జిల్లా సమన్వయకర్తగా గాదె అభినవ్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్ ప్రకటించారు. శివ అంకితభావం, నిరంతర శ్రమను తగిన విధంగా గుర్తించి పూర్తి మద్దతుతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నిక అనంతరం నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శివ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర 'భూభారతి' కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వేలు పూర్తిచేసి రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని, దానికితోడు సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సాధన కోసం నిరంతరం కృషిచేస్తానని ఉద్ఘాటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి రాజుతో పాటు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీ పాంచాలరాయ స్వామి బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలోని శ్రీ పాంచాలరాయ స్వామి (శ్రీ కృష్ణ) బ్రహ్మోత్సవాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పాంచాలరాయ స్వామి దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఆలయానికి అవసరమైన సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. తరువాత గ్రామ ప్రజాప్రతినిధులు అతిథులను శాలువాతో సన్మానించారు.





మహా పత్రిక
ANN తెలుగు

# భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలు

## రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని గీసుగోండ మండలం కొనయమాకుల క్రాస్ రోడ్ వద్ద గల పిఎస్ఆర్ గార్డెన్ యందు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు బుధవారం రాజీవ్ కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. పేదల సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుధవారం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో మైనాల శ్రావణ్ కుమార్ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులను శాలువాతో సన్మానించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పేదల కళ్లలో ఆనందం నింపడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.






# గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**గ్రామ, వార్డు సభల నిర్వహణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు సమగ్రంగా వివరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాల వివరాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారికి సభల్లో మాట్లాడే అవకాశం కల్పించి, ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను గ్రామ సభల ద్వారా నిర్ణయించి తీర్మానాలు చేయాలని, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్ల తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఐటి రిటర్న్స్ దాఖలు చేసేవారి రేషన్ కార్డులు రద్దు?

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ లోని రేషన్ కార్డు దారుల్లో కొత్త భయం పట్టుకుంది. ఐటి రిటర్న్స్ దాఖలు చేసేవారి కార్డు రద్దవుతుందనే ప్రచారం మాధ్యమాలలో జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ప్రజలకు ఆందోళన చెందుతున్నారు. ఐటి రిటర్న్స్ దాఖలు చేసిన వారిపై జిపిఓలు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నారు. వారి నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్నారు. చాలామంది ఆదాయంతో సంబంధం లేకుండా పర్సనల్, హోమ్ లోన్ల కోసం, ఏదైనా పరిహారం పొందడం, ఆస్తుల అమ్మకం వంటి విషయాల్లో ఐటిఆర్ ఫైల్ చేస్తుంటారు. రేషన్ కార్డు ప్రభుత్వ పథకాలకు ప్రామాణికం కావడంతో తమ కార్డు రద్దు అవుతుందనే ఆందోళనలో ఉన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.!

# గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష




**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా ఆత్మకూర్ గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడిన ఐదుగురు నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్ట్ న్యాయమూర్తి బి అపర్ణాదేవి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం శాయంపేట, ఆత్మకూర్ మండలాలకు చెందిన పావురాల వెంకటేష్, అబ్బోజు వెంకటేష్,పరుపల్లి కార్తీక్, అనంతుల సాంబయ్య కొక్కరకొండ చంద్రయ్యలు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన నిందితులందరు, ఓ ముఠాగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతంలో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, ఎక్కువ మొత్తంలో మహారాష్ట్రలో విక్రయించేందుకు, రహస్యంగా కార్లో స్మగ్లింగ్ పాల్పడుతున్న ఐదు నిందితులను ఆత్మకూరు పోలీసులు చౌలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో అరెస్ట్ చేసి వీరి నుండి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాజలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నేరం రుజువు కావడంతో న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజమల్లారెడ్డి వాదించగా, ప్రస్తుత ఇన్స్ స్పెక్టర్ ఆర్ సంతోష్ కోర్టు లైజన్ మహిళా ఆఫీసర్ కె. పరమేశ్వరి, కానిస్టేబుల్ ఆర్. ఉమేష్ పలువురు సాక్షులను కోర్టులో హాజరుపర్చారు.




# తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు

**మహా వరంగల్ బ్యూరో:** తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హనుమకొండ లోని కొత్తూరు జెండాకు చెందిన బింగి రఘు అలియాస్ సోనూ (19), బొక్కలగడ్డకు చెందిన మహమ్మద్ అసద్ (19) గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో చోరీలకు పాల్పడ్డారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న భవనాలు, తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు ప్రణాళికలు రచించారు. నిందితుల్లో ఒకడైన రఘు గత ఏడాది జనవరిలో హనుమకొండ, సుబేదారి పోలీసు స్టేషన్ల పరిధిలోని కొత్తూరు, కుమార్ పల్లి తదితర ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లలో చొరబడి బంగారం, వెండి, నగదు అపహరించాడు. అసద్ గత నెల 23 తేదీ కాజీపేట పరిధిలోని బాపూజీ నగర్‌లో ఓ ఇంట్లో చొరబడి టీవీలు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, చరవాణులు, చేతి గడియారాలతో పాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించాడు. వరుస దొంగతనాల పై అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుల కదలికలపై నిఘా ముమ్మరం చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం హనుమకొండ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును క్షేత్రస్థాయిలో విచారించగా నిందితులు చేసిన నేరాలను వారు అంగీకరించారు. వారిచ్చిన సమాచారంతో పది లక్షల రూపాయల విలువైన 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు, ఇతర వస్తువులను పోలీసులు రికవరీ చేశారు. నిందితులను చాకచక్యంగా పట్టుకుని సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ పరశురాములు, నేర పరిశోధక సిబ్బంది అశోక్, రవూఫ్‌లను పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ప్రత్యేకంగా అభినందించారు.





# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### లబ్ధిదారులకు రూ.2 26 26 216 చెక్కుల పంపిణీ



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన మొత్తం 226 మంది లబ్ధిదారులకు రూ. 2 26 26 216 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా 176 మంది లబ్ధిదారులకు రూ. 53,25,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అంటే కేవలం పథకాల ప్రకటనలు కాదు, ప్రజల ముందే, వారి చేతుల్లోకి నేరుగా సహాయం అందించడం అని తెలిపారు. లబ్ధిదారులను స్వయంగా పిలిపించి, గౌరవప్రదంగా కూర్చోబెట్టి చెక్కులు అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఎంత చేరువలో ఉందో నిరూపిస్తున్నామని పేర్కొన్నారు. గత పాలనలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అర్జీలు కూడా పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని విమర్శించారు. కానీ ప్రస్తుతం ప్రతి అర్హుడి కి సంక్షేమం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రానున్న ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మైనార్టీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 వ డివిజన్ లోని సిటీ ఫంక్షన్ హాల్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం ఎలాంటి సంక్షేమం కోసం ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ మైనారిటీ వర్గాల్లో చిచ్చు పెడుతూ వారిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ మాత్రమే కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గతంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నాయకత్వంలో మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ముఖ్యంగా వరంగల్‌లో మైనారిటీ విద్యార్థుల కోసం మూడు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం, ఎల్‌బీ నగర్ ప్రాంతంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకోవడం, మైనారిటీ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మైనారిటీ నాయకులు ఫిరోజ్ మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు. గతంలో ప్రారంభమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగించకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ నాయకులు షర్ఫుద్దీన్ మాట్లాడుతూ 32 డివిజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులకు వచ్చాక ఏ ఒక పనికైనా శంకుస్థాపన గాని తట్టెడు మట్టి గాని తీసిన సందర్భాల్లో ఏమీ లేవు మురిక్కాలలా శుభ్రత గానీ మంచినీటి సమస్యలు గానీ అలా చెప్పుకుంటూ పోతే డివిజన్లో చాలా సమస్యలు ఉన్నాయి స్థానిక కార్పొరేటర్ గెలిచిన నుండి ఇప్పటివరకు డివిజన్లో ఎలాంటి సమస్యలు పట్టించుకోలేదు మంచిగా శుభకార్యానికి ఎక్కడ వచ్చిన ఒక దాఖలాలు కూడా లేవు రానున్న ఎన్నికలలో స్థానికులకే టికెట్ కేటాయించాలని మా ఇన్చార్జి నన్నపునేని నరేందర్ ను కోరుతున్నాం. ఈ సందర్భంగా 36వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం సుధాకర్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి సాధించిందని తెలిపారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నాయకత్వంలో ప్రజలకు అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యాయని గుర్తుచేశారు.కానీ ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నాయకులు ప్రజల మధ్యకు వస్తే కేవలం ఫోటోలు దిగడానికి మాత్రమే వస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆసక్తి చూపడం లేదని అన్నారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఈ పని జరిగిందని ప్రజలు చెప్పుకునేలా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కనిపించడం లేదని, గతంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను కొనసాగించకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 36 డివిజన్లో గతంలో మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం వేరే డివిజన్ వ్యక్తికి టికెట్ ఇచ్చిన పార్టీ శ్రేణులు అందరం కలిసి ఎమ్మెల్యే సూచన మేరకు గెలిపించడం జరిగింది కానీ వారు ఇప్పటివరకు డివిజన్లో ఎలాంటి పనులకు గాని ఎలాంటి విషయాలను గాని రావడం లేదు కావున రానున్న రోజులలో స్థానికులకు మా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేసే వారికే టికెట్ కేటాయించాలని 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల తరఫున మేము మా ఇన్చార్జ్ నన్నపునేని నరేందర్ ను కోరుతున్నాను. అనంతరం మైనారిటీ నాయకురాలు అఫ్రీన్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మైనారిటీ వర్గాల ఓట్లు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షర్ఫొద్దీన్ మహమ్మద్ అహ్మద్ నాంపెల్లి మధు రాజారపు అనిల్ , నీలం సుధాకర్, మహమ్మద్ ఇక్బాల్, మహ్మద్ అజార్,మహమ్మద్ అలీ అఫ్రీన్,రెహనా, ఫీరోజ్, ఖాజు,ఇక్కబల్ , మైదం నరేష్, గణేష్,రాజ్‌కుమార్, ముజు, నవీన్, రవి, మధుకర్, ఐలయ్య, అబ్బు, అంకుష్, 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తి చేస్తే కఠిన చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## నిషేధిత ప్లాస్టిక్ తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి

## 12 00 000 లక్షల నిషేధిత ప్లాస్టిక్ ముడి సరుకు స్వాధీనం





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం ఏనుమాముల మార్కెట్ సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను తయారు చేస్తున్న నిల్వ ఉంచిన ఉమా నాగ్ పాలిమర్స్ కంపెనీ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 12 00 000 విలువ గల నిషేధిత ప్లాస్టిక్ గ్లాసుల ఉత్పత్తుల తో పాటు ముడి సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారులు తెలిపిన కేసు వివరాలు.. వరంగల్ మహా నగరంలో పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణ విషయంలో కఠినంగా వ్యవహరించాలనే నిర్ణయంతో, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్ పర్యవేక్షణలో, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్ తన సిబ్బందితో కలిసి తోట ప్రసాద్ నడుపుతున్న 'ఉమానాగ్ పాలిమర్స్' తయారీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పై దాడి చేశారు. తనిఖీల్లో భాగంగా, పర్యావరణానికి అత్యంత హానికరమైన ప్రభుత్వం నిషేధించిన తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ గ్లాసుల ను భారీగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. దాదాపు 12 లక్షల విలువైన స్టాక్ ను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ నగరం శివనగర్ ప్రాంతానికి చెందిన కంపెనీ యజమాని ఉమానాగ్ పాలిమర్స్' తయారీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తోట ప్రసాద్ (54), తండ్రి పేరు సాంబమూర్తి, కులం పద్మశాలి, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులు సదరు నిర్వాహకుడి కి రూ. 50 000 జరిమానా విధించడంతో పాటు, యూనిట్ కు నోటీసులు కూడా జారీ చేశామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో జిడబ్ల్యూఎంసి అధికారులు భాస్కర్, గోల్కొండ శ్రీను, జె భీమయ్య పాల్గొన్నారు. ఆహార భద్రత, పర్యావరణం విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల పై కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నియంత్రణ చట్టం పర్యావరణ పరిరక్షణ నిబంధనలు పాటించని వారి పై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. ఉప్పలయ్య, ఏఎస్ఐ కె. సుధాకర్ తో పాటు కానిస్టేబుళ్లు మహమ్మద్ గౌస్ పాషా, అంజయ్య, శ్యామ్ సుందర్, సిబ్బంది పాల్గొన్నారు.